మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# రెడ్‌క్రాస్ సేవలు గ్రామస్థాయిలో తీసుకెళ్లాలి..

**- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు గ్రామస్థాయికి తీసుకెళ్లాలని మహబూబ్‌నగర్ కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు జి రవినాయక్ అన్నారు. గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్, విద్యా నిధి పథకం, అనాథాశ్రమం, అక్షర పాఠశాల, శాంతివనం, జనరిక్ మందుల షాపు తదితర సంస్థలను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటటీ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ మండల కమిటీల ఏర్పాటు, వృద్ధాశ్రమం నిర్మాణం గురించి కలెక్టర్‌కు దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి కమిటీ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి తక్షణమే ఫైల్ తయారు చేయాలన్నారు. విద్యానిధి పథకం కింద 2022-23 సంవత్సరంలో మెడికల్ సీట్లు సాధించిన ఇద్దరు విద్యార్థులు గోపిక, హరితలకు రూ.లక్షాయాభైవేలు, రూ.75వేల ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ బ్రాంచ్‌లో 8 ఫ్రీజర్ బాక్సులు, 23ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు ఉన్నట్లు ట్రెజరర్ జగపతిరావు తెలిపారు. జూనియర్ రెడ్‌క్రాస్‌లో 44819 మంది విద్యార్థులు, యూత్ రెడ్‌క్రాస్‌లో 46546 మంది నమోదయ్యారని వివరించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ శ్యామ్యూల్, స్టేట్ ఎంసీ సభ్యులు బెక్కెం జనార్దన్ , జిల్లా సభ్యులు రమనయ్య, వీరేశం పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి..!

- విద్యాభివృద్ధికి గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు
- మే6న ఐటీ కారిడార్ మంత్రి కేటీఆర్‌చేత ప్రారంభం
- ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్‌లో రంజాన్ కానుకలు పంపిణీ



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ ఫంక్షన్ హాళ్లలో రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ఏర్పాటు చేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీకి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమలాగార్డెన్‌లో, హెచ్‌బీ ఫంక్షన్ హాల్, రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాళ్లలో రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో 3230మందికి షాదీముబారక్, 128కోట్ల రూపాయలతో మైనార్టీ కళాశాలలు, పాఠశాలలు ఏర్పాటు చేశామని, రూ.50లక్షలతో షాదీఖానా నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 4వేల మందికి రంజాన్ కానుకలు ఇస్తున్నామని, రూ.5కోట్ల 33లక్షలతో ఆర్థిక చేయూతనిస్తున్నట్లు వెల్లడించారు. 2379మంది మైనార్టీ విద్యార్థులకు రూ.27కోట్ల 20లక్షల ఉపకార వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. పోస్ట్ మెట్రిక్‌స్కాలర్ షిప్‌ల కింద రూ.36లక్షల 50వేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో 3వేలమంది, కళాశాలలో 1000 మంది విద్యనభ్యసిస్తున్నారని సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ కింద 19మందికి రూ.3కోట్ల 42లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనారోగ్యం పాలైన ముస్లింలకు సీఎంసహాయనిధి కింద వందలాది మందికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి వల్ల దుబాయ్ లాంటి ప్రాంతాకు వలస వెళ్లిన వారు సైతం తిరిగి స్వగ్రామాలకు వస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో అబ్దుల్ ఖాదర్ దర్గా, హజ్ హౌజ్ మినీ ట్యాంక్‌బండ్ వంటిని ఎన్నో అభివృద్ధి చేశామన్నారు. గతంలో వైద్యం కోసం హైదరాబాద్‌లాంటి ప్రాంతాలకు వలస వెళ్లేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జి రవినాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ గణేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ముస్లిం సోదరులు, మహిళలు

# రైతులకు గౌరవం తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..!

**-దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ -ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**





ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** గులాబీ జెండాతోనే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఇంద్రకల్ మహాలక్ష్మి కాటన్‌మిల్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ పట్టణం, మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాటన్‌మిల్లులో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపునిస్తుందని ఆయన పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందన్నారు. కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. తెలంగాణలో అమలు చేసే పథకాలు దేశంలో ఎక్కడా లేవని, దమ్ముంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేసి చూపించాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఈడీ, ఐటీ దాడులు చేస్తూ బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులు పెట్టడమే లక్ష్యంగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే విధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో మూడోసారి గులాబి జెండా ఎగురడం ఖాయమన్నారు. నేను మంత్రిగా చేయని అభివృద్ధి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఒక ఎమ్మెల్యేగా చేసి చూపించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు నీళ్ల, విద్యుత్ లేక ఎంతో గోస పడ్డామని, పంటలు పండక, పండిన పంటలను అమ్ముకోలేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రైతులకు అలాంటి ఘోసలు లేకుండా సీఎం కేసీఆర్ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు, 24 గంటల పాటు విద్యుత్, రైతుబంద్, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు రైతులకు అదించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించి మహిళ మన్ననలు పొందారన్నారు. వ్యవసాయంలో ఎంతో ప్రగతి సాధించామని, ఇతర రాష్ట్రాల వారు మన వ్యవసాయ సాగులపై పరిశోధనలు చేపడుతున్నారని తెలిపారు. త్వరలోనే గొల్ల,కుర్మలకు రెండో విడుత గొర్రెల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిమ్మాజీపేటలో సొంతంగా రూ.2.50 కోట్లతో స్కూల్ నిర్మించానని, తాడూర్, సిర్సవాడల్లోను నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని, సీఎం కేసీఆర్ అంటే బిజెపి ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. రాబోవు రోజుల్లో దేశంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగు లేని శక్తిగా ఎదుగుతుందని, సీఎం కేసిఆర్ దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర జక్క రఘునందన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, ఎంజెఆర్ ట్రస్ట్ అధినేత మర్రి జమున, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ బాబురావు,ఎఎంసీ మాజీ చైర్మన్ దొడ్ల ఈశ్వరయ్య, నాయకులు బిల్లకంటి రవికుమార్, ఇసాక్, నసీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన నాయకులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## వాసవి, ఆశీశ్ రైస్ మిల్లుల

# అక్రమాల వెనక ఉన్నది ఎవరు..?

- రేషన్ బియ్యం రిపోర్టులో తప్పుడు నివేదికలు ఎందుకొచ్చాయి..
- జిల్లా, రాష్ట్ర టెక్నికల్ అధికారుల తనిఖీ రిపోర్టులల్లో విభిన్న తేడాలు..
- జిల్లా టెక్నికల్ అధికారి ఇచ్చిన రిపోర్టులో
- రేషన్ బియ్యం కావు.. అన్నట్లుగా రిపోర్టు..
- రేషన్ బియ్యంగా నిర్ధారించిన రాష్ట్ర కార్పోరేషన్ టెక్నికల్ అధికారులు..
- కలెక్టర్ కూపీ లాగడంతో వాస్తవాలు బట్టబయలు..
- వాసవి, ఆశీశ్ రైస్ మిల్లుల యజమానులు వెంకటరమణ,
- వేణులపై చీటింగ్ కేసులు నమోదు..



వాసవి(మారుతి)రైస్ మిల్లులో పట్టుబడిన బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌లో పరీక్షిస్తున్న రాష్ట్ర సివిల్‌సప్లై కార్పోరేషన్ టెక్నికల్ అధికారులు



పట్టుబడిన డీసీఎం లో రేషన్ బియ్యం శాంపిల్స్ సేకరిస్తున్న కార్పోరేషన్ టెక్నికల్ అధికారులు



గతంలో పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం లారీ

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వాసవి రైస్ మిల్(మారుతి), ఆశీశ్ రైస్ మిల్లుల వ్యవహారంలో చోటుచేసుకున్న పరిణామాలు చర్చనీయంశంగా మారాయి. ఈనెల 5వ తేదీన వనపర్తి పట్టణంలో సీవీ రామన్ కాలేజ్ వెనకాల ఉన్న వాసవి రైస్ మిల్లులో వనపర్తి టాస్క్ ఫోర్స్ పోలీసులు 98 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ నివేదికపై వనపర్తి జిల్లా పౌర సరఫరాలశాఖ సుదర్శన్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. వనపర్తి పోలీసులు పట్టుబడిన రేషన్ బియ్యాన్ని అదే రోజు డీఎస్‌ఓ కు అప్పగించారు. ఆయన వనపర్తి పట్టణ పోలీసులకు భద్రత కోసం పోలీసు స్టేషన్‌లో ఉంచారు. ఆ మరుసటి రోజు వనపర్తి సివిల్ సప్లై కార్యాలయంలో డీటీ గా పని చేస్తున్న ఫరీదాబేగం సివిల్ సప్లై జిల్లా కార్యాలయంలో టెక్నికల్ అధికారిగా పని చేస్తున్న కృష్ణమూర్తి పట్టుబడిన బియ్యం రేషన్ బియ్యామా?కాదా అనే విషయం పై విచారణ జరిపి బియ్యాన్ని పరీక్షించారు. టీఎ కృష్ణమూర్తి ఇచ్చిన రిపోర్టులో ఫ్రెష్ మిల్లింగ్ బియ్యంగా నివేదిక ఇచ్చారు. అంటే రేషన్ బియ్యం కాదు అన్నట్లుగానే ఈ నివేదిక వెనక ఉన్న అర్థం.దీనిపై కలెక్టర్ ఆరా తీయడంతో కలెక్టర్ కు కొంత అనుమానం కలిగి ఆయన రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ మరుసటి రోజు సివిల్ సప్లై కార్పోరేషన్ నుండి టెక్నికల్ అధికారులు ఎంఎ రషీద్, శ్రీనివాసరావులు వచ్చి మరోసారి వాసవి రైస్ మిల్లులో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పరీక్షించారు. వారి నివేదికలో పీడీఎస్ మిక్సింగ్ రైస్‌గా నిర్ధారించారు.దీంతో జిల్లా టెక్నికల్ అధికారి కృష్ణమూర్తి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ నుండి వచ్చిన టెక్నికల్ అధికారుల విచారణ రిపోర్టు ల్లో తేడాలు కనిపించాయి. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడంతో పాటు రాష్ట్ర సివిల్ సప్లై క్వాలిటీ సెక్షన్ అధికారులకు టీఎలు అందజేశారు.ఇదే నివేదిక ఆధారంగా ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ ఫరీదాబేగం వనపర్తి పోలీసులకు వాసవి రైస్ మిల్లు(మారుతి), ఆశీశ్ రైస్ మిల్లులు, వాటి యజమానులు వెంకటరమణ, వేణులపై ఫిర్యాదు చేశారు. గతంలో వాసవి రైస్ మిల్లులో ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా గంటసాల శ్రీ లక్ష్మీ రైస్ మిల్లు నుండి వచ్చిన500 బస్తాల రేషన్ బియ్యం కేసుకు సంబందించి అలాగే ఆశీశ్ రైస్ మిల్లుకు సంబందించిన పలు ఆక్రమాణాలపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిపై మోసం(చీటింగ్) కేసును వనపర్తి పట్టణ పోలీసులు నమోదు చేశారు. ఈ రేషన్ బియ్యం తప్పుడు నివేదికల వెనక ఉన్న వ్యక్తి ఎవరు అనే అంశం పై వనపర్తి రైస్ మిల్లర్లు చెవులు కొరుక్కుంటున్నారు. కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకోకుంటే వనపర్తి సివిల్ సప్లై అధికారులు పీడీఎస్ దందాను ప్రోత్సహిస్తున్నట్లుగానే భావించవచ్చు. సివిల్ సప్లై కార్పోరేషన్ అధికారుల పనితీరు పై కూడా జిల్లా కలెక్టర్ గుర్రుగానే ఉన్నట్లు తెలుస్తుంది. తప్పుడు నివేదికను ఇచ్చిన ఒక అధికారి, అందుకు సహకరించిన మరో ఇద్దరు అధికారులపై బదిలీ వేటు పడే అవకాశం ఉంది.

# జర్నలిస్టులకు ప్రభుత్వం అండ..!

**- త్వరలోనే అందరికీ హెల్త్ క్యాంపులు**
**- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



మహిళా జర్నలిస్టుకు పరీక్షల రిపోర్టులు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలు సమాచార శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన 17మంది మహిళా జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1194 మంది జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఉండగా ఇప్పుడు 1895 మందికి కార్డులు అందజేసినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే 18మంది జర్నలిస్టులు చనిపోగా మీడియా అకాడమీ నుంచి రూ.18లక్షల ఆర్థికసాయం అందజేశామన్నారు. అనారోగ్యం పాలైనా నలుగురికి రూ.50వేలచొప్పున రూ.4లక్షలు అందజేసినట్లు తెలిపారు. మహిళా జర్నలిస్టుల మాదిరి త్వరలోనే హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. మహిళల కోసం ఎంఎన్‌జే హాస్పిటల్ నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల వాహనాన్ని తెప్పించామని 56రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, హాస్పిటల్ అభివృద్ధి సభ్యురాలు లక్ష్మి, వైద్యఆరోగ్య శాఖ అధికారి కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్,సూపరింటెండెంట్ రాంకిషన్ , డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్ఎంవో లక్ష్మణ్, శశికాంత్, సంధ్య, సృజన పాల్గొన్నారు.

# పేపర్ల లీకేజీ ప్రభుత్వ వైఫల్యమే..!

**- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**
**- మహబూబ్‌నగ్‌లో అఖిలపక్ష నేతలతో రౌండ్‌టేబుల్ సమావేశం**



అఖిలపక్షం సమావేశంలో మాట్లాడుతున్న జిఎంఆర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** టీఎస్‌ఎస్సీ పేపర్ లీకేజీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి మండిపడ్డారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అచలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. తూతూ మంత్రంగా ఉద్యోగ ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల అవినీతి, అసమర్థత వల్లే పేపర్ లీకేజీ జరిగిందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ జన సమితి, పాలమూరు అధ్యయన వేదిక, మేధావులు,అచలపక్ష నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో అచలపక్షం నాయకులు నిర్ణయించిన విధంగా విద్యార్థులకు భరోసా కల్పిస్తూ న్యాయమైన డిమాండ్ల సాధనకు పోరాటం సాగిస్తూ ఈనెల 18న హైదరాబాద్‌లో ఖనిరుద్యోగుల గోస-అచలపక్షం భరోసా' పేరుతో నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. పేపర్ లీకేజీ సమస్య పరిష్కారం అయ్యేవరకు సంఘటితంగా కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్,సంజీవ్‌ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతరాఘవేందర్‌రాజు, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రమేశ్, నాయకులు అనిమధుసూదన్‌రెడ్డి,సాయిబాబా, సిరాజ్ ఖాద్రి,బెనహర్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లు నర్సింహారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

# చెంచుల విద్యా, ఆరోగ్యం, మెరుగైన జీవనోపాధికి కలిసి పనిచేద్దాం...



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాత వార్త:** చెంచు పెంటల్లో జీవించే మహిళలు, పిల్లలకు మెరుగైన జీవన ఉపాధి, విద్యా, ఆరోగ్యం కోసం ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేసే వారి జీవన నైపుణ్యాలను మెరుగు పరచుదామని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం అచ్చంపేట ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని చెంచు పెంటల్లో నివసించే మహిళలు, రక్తహీనత, చిరు ధాన్యాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలపై, మహిళా శిశు సంక్షేమ శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మరియు ఆర్‌డీటీ కోనేరు, స్వార్డ్, శ్రామిక వికాస కేంద్రం, హోప్ స్వచ్ఛంద సంస్థలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సర్పంచ్‌లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ జిల్లాలోని చెంచు పెంటల్లో నివసించే మహిళలు పిల్లల ఆరోగ్యం విద్య, జీవన నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు సంబంధిత శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో వారి జీవన నైపుణ్యాలను మరింతగా మెరుగుపరిచేందుకు కలిసి కృషి చేద్దామన్నారు. ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలకారణం రక్తహీనత ప్రధానమన్నారు. ఈ రక్తహీనత సమస్యను ఉమ్మడిగా కలిసి పనిచేసి జిల్లా నుంచి రక్తహీనత సమస్యను పారద్రోలాలని తెలిపారు. దీని కోసం ముందుగా పాఠశాలల్లో చదువుకుంటున్న కౌమరదశ పిల్లలకు వైద్య శాఖ ద్వారా రక్త పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడం, అనంతరం గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం అందించి అవసరమైతే వైద్యం చేయించి రక్తహీనతను పోగొట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న 175 మంది స్యాం, 612 మ్యాం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎన్.ఆర్.సీకి పంపడం లేదా హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించాల్సిందిగా సూచించారు. అంతకు ముందు ఆయా స్వచ్ఛంద సంస్థలు, ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు అమలు చేస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బల్మూర్, వటవర్లపల్లి సర్పంచ్‌లు మాట్లాడుతూ చెంచు పెంటలు గ్రామస్థాయిలో ప్రభుత్వ పరంగా అందాల్సిన మెరుగైన వసతులు అందడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అంగన్‌వాడీలో ఖాళీల భర్తికి కోర్టు పరిధిలో సమస్య ఉందని, రానున్న రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందన్నారు. సమావేశంలో జిల్లా శాఖ అధికారులు వెంకటలక్ష్మి, వై.లక్ష్మణరావు, కమలాకర్‌రెడ్డి, మంత్యానాయక్, తారాసింగ్, సలీం, పుష్ప, రహెమాన్, సునిత, విజ్ఞాన్ తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు..

**అగ్ని మాపక నివారణ పద్ధతులు ప్రతి ఒక్కరూ పాటించాలి:కలెక్టర్**



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు, అగ్ని మాపక నివారణ పద్ధతులు ప్రతిఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరుక్రాంతి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 వరకు సంబంధించిన అగ్ని ప్రమాదాలను అరికడదాం, జాతి సంపదను పెంపొందిద్దాం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధించబడిన ప్రదేశాలలో పొగ తాగడం, విద్యుత్ ఉపకరణాలలో స్పార్కులు, షార్ట్ సర్క్యూట్, ఓవర్ లోడింగ్, లూజ్ వైరింగ్ వల్ల మండే స్వభావం గల పదార్థాలు లీక్ కావడం, పొర్లటం వల్ల, వెల్డింగ్/కటింగన/సోల్డరింగ్ ఇతర వేడిమిని పుట్టించే పనులు పరిశ్రమలోని యంత్రాలను సరిగా మెంటైన్ చేయకపోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ఉపకరణాల పనితీరును తరచుగా పర్యవేక్షించండి, సులభంగా మండే పదార్థాల నుంచి దూరంగా ఉండండి చమురు/గ్యాస్ లీక్‌లను సమర్థవంతంగా అరికట్టండి/ మరమ్మతు చేయండి,లీక్ అయిన పొర్లిన మండే పదార్థాలను వెంటనే తుడిచి శుభ్రం చేసి అగ్ని నిరోధక చర్యలు చేపట్టాలని, రసాయనాలను ఒక దగ్గర కాకుండా వేరు వేరుగా నిల్వ చేయాలని, రసాయనిక ప్రమాదాలు జరిగినప్పుడు హాజచెమ్ గైడ్ లేదా ఎంఎస్‌డిఎస్ షీట్స్ సూచనలు పాటించాలని తెలిపారు. వెల్డింగ్ కటింగ్ సోల్డరింగ్ పనులు చేసేటప్పుడు ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలని, అగ్ని సహాయకుని పర్యవేక్షణలో జరపాలని, అగ్ని మాపక సాధనాలను ఎల్లవేళలా పనిచేసే విధంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి, స్కూళ్లు, కాలేజీలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఫైర్ డ్రిల్లులను 3 నెలలకోసారి క్రమం తప్పకుండా నిర్వహించి, రెండు సంవత్సరాలకోసారి థర్డ్ పార్టీ ఫైర్ ఆడిట్ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి శ్రీదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమల,సంక్షేమానికి పెద్దపీట : ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :** గొల్లకురుమల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ లక్ష్మీనగర్ కాలనీలోని యాదవ కమ్యూనిటీ హాల్‌లో బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాలూ ప్రసాద్ యాదవ్,అఖిలేష్ యాదవ్ ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్య కాని పథకాలను తెలంగాణ ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి పెద్దపీట వేసి ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. త్వరలోనే రెండో విడుత ఉచిత గొర్రె పిల్లల పంపిణీ పథకం ప్రారంభమవుతుందన్నారు.

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి..**

మహబూబ్‌నగర్ జైలు సమీపంలోని హెచ్‌బీ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో వారికి పండ్లు తినిపించి దీక్షను విరమింపజేశారు. అదేవిధంగా పద్మావతి

- మిగతా2లో..

## భూత్పూర్‌లో చలివేంద్రం ప్రారంభం..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** భూత్పూర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ,జెడ్పీ చైర్ పర్సన్‌స్వర్ణసుధాకర్‌రెడ్డి,ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మనెమోని సత్యనారాయణ, సీఐ రజితారెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా బృంగి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**కల్వకుర్తి మాజీ సర్పంచ్, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలను తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బృంగి ఆనంద్‌కుమార్‌చే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన ఏకైక వ్యక్తి ఆనంద్‌కుమార్ అని కొనియాడారు. న్యాయం కోసం పోరాడి, ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ అందరిలో ఒక్కడిలా కాకుండా అందరితో సమానంగా కలిసి ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొనే మంచి మనసున్న నేత అని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించి పేద ప్రజలకు సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి శ్రీమతి మాధవి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ కుమారులు దుర్గప్రసాద్‌రెడ్డి, కృష్ణ వంశీధర్‌రెడ్డి, పెద్దాపూర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## మహాశివుని విగ్రహ శిలా ఎంపిక..

**మల్దకల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** హరిహ రాదుల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనుక భాగం లోని దేవరగట్టుపై ధ్యానంలో ఉన్న పరమ శివుని మహా విగ్రహం ఏర్పాటుకు దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు ఆధ్వర్యంలో దేవరగ ట్టుపై మండప నిర్మాణం 60 ఫీట్లు ఇదివరకే జరగగా దానిపై ధ్యానముద్రలో ఉన్న మ హాశివుని 60 ఫీట్ల విగ్రహ ఏర్పాటుకు బుధ వారం శిలను ఎంపిక చేశారు. ఏపిలోని తిరు పతి పరిసర ప్రాంతాలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో 60 ఫీట్ల శిలను శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం పురందర్‌కుమార్ ఆధ్వర్యం లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, మధుసూదన్‌రెడ్డి, సీతారాంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి శిలను పరిశీలించడం జరిగింది. త్వరలో మల్దకల్‌కు ప్రత్యేక వాహ నంలో తీసుకువచ్చి దేవరగట్టుపై ప్రతిష్ట చేయడానికి శిలను మల్చడం జరుగుతుందని వారు తెలిపా రు. మహాశివుని విగ్రహ ఏర్పాటుతో మల్దకల్ క్షేత్రం ప్రతిష్ట మరింత పెరగనుందని వారు తెలిపారు.

## దేవరకద్రలో తిష్టవేసిన సమస్యలు తీర్చండి..

**-కలెక్టర్‌కు సర్పంచ్ కొండ విజయలక్ష్మీ వినతి**

**దేవరకద్ర,ఎప్రిల్ 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో తిష్ట వేసిన ప్రధాన సమస్యలు తీర్చాలని గురువారం దేవరకద్రలో జిల్లా కలెక్టర్‌కు స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,కొండ ప్రశాంత్‌రెడ్డిలు వినతిపత్రం అందజేశారు.దేవరకద్ర పర్యటనకు కలెక్టర్ రవినాయక్ రావడంతో వారు కలెక్టర్‌ను కలిసి ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఓబి వంతెన నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు సర్వీసురోడ్డు పనులు చేపట్టాలని వారు కలెక్టర్‌ను కోరారు. సర్వీసు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రతి రోజు దుమ్ము,దూళితో ప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారని వారు సమస్యను కలెక్టర్‌కు వివరించారు.అలాగే దేవరకద్రలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రతిరోజు దాదాపు 35కిలోమీటర్లు విధ్యార్థులు ప్రయాణించాల్సి వస్తుందని సమస్యను కలెక్టర్‌కు వివరించారు.బస్టాండు సమీపంలో నూతన సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణానికి 75గజాల స్థలాన్ని కెటాయించాలన్నారు.సంత విషయంలో వారు కలెక్టర్,ఎమ్మెల్యే ఆలతో చర్చించారు.



## రంజాన్‌తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,ఎప్రిల్ 13 ప్రభాతవార్త:**దేవరకద్రలోని యంపీడీఓ కార్యలయంలో గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ మైనార్టీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,యంపీడీఓ శ్రీనివాస్,తహశీల్దార్ జ్యోతి,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్, ఈఓ సీత్యానాయక్,మూడా సభ్యుడు కరుణంరాజు,నాయకులు మున్నూరు బాల్‌రాజ్,కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష,నరేందర్‌రెడ్డి,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,మెడికల్‌షాపు రాము,కొండ శ్రీనివాస్‌రెడ్డి,కొండ భాస్కర్‌రెడ్డి,గౌస్,ఉప్పరిసత్యం,ఉస్కిళ్ళ వెంకట్రాములు,దొబ్బలిఅంజనేయులు, యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,జకీ,కొండారెడ్డి,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



## కెవిపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో డా.బీ.ఆర్,అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజావైద్యశాల డా.మురళీధర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణలు మాట్లాడుతూ రక్తదానం అన్నింటికన్నా విలువైన కార్యక్రమని ఎందరో ప్రాణాలను కాపాడే విషయం అని అన్నారు. రక్తానికి కులం, మతం ఉండదని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎవ్వ రినైన అది కాపాడుతుందని అన్నారు. మూర్ఖత్వంతో కొందరు ఆ కులం రక్తమే కావాలని అంటు న్నారని, దాని వల్ల ప్రాణాలు కోల్పోవడం తప్ప ఏముండదని అన్నారు. అంబేద్కర్ స్పూర్తితో పేదల కు, బడుగు, బలహీన వర్గాలకు ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలనే సద్దుద్దేశంతో పేదరికం, ఆకలి వంటి సమస్యలతో, రక్తహీనతతో ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఆలోచన, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం కోసం పోరాటమే కాక సేవారంగంలో కూడా ముందుం డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వెంకటరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టన్న, శాంతన్న, మల్లేష్,కృష్ణయ్య, వెంకటేష్, శరత్,జె.నారాయణ, ఉపాధ్యాయులు రాము, కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్, వైస్ చైర్మెన్ కలాం పాష, దోనూరు యాదగిరి, మిసేక్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## పాలమూరు యూనివర్సిటీలో క్విజ్ పోటీలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మహనీయుల జయంతి వేడుకలను పురస్కరించుకొని పాలమూరు విశ్వవిద్యాలయం లో ఎస్సీ,ఎస్టీ, బీసీ సెల్ ఆధ్వర్యంలో క్విజ్, పాటల పోటీలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో డా. బీఆర్ అంబే ద్కర్, బాబు జగ్జీవన్‌రామ్,జ్యోతి బాపూలేకు సంబంధించి మూడు రౌండ్లతో 11జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి ఎంఈడీ కోర్సు జట్టు, రెండో బహుమతి ఎంబీఏ జట్టు, మూడో బహుమతి ఎంఏ పొలిటికల్ సైన్స్ గెలుపొందగా మొత్తం 12మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు ఎస్ఎన్ అర్జున్‌కుమార్,గాలెన్న,క్విజ్ మాస్టర్ భూమయ్య, ప్రిన్సిపాల్ ఎన్ కిషోర్,ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ఎన్ కుమారస్వామి,ప్రవీణ పాల్గొన్నారు.



# దేవరకద్రలో కలెక్టర్ రవినాయక్,ఎమ్మెల్యే ఆల పర్యటన



దేవరకద్రలో ఆర్ఓబి వంతెన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే



కలెక్టర్,ఎమ్మెల్యేలకు పూల బొకే అందజేస్తున్న ఆర్టీసి అధికారులు



అధికారులులతో చర్చిస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే

**దేవరకద్ర,ఎప్రిల్ 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం జిల్లా కలెక్టర్ రవినాయక్,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు పర్యటించారు. ఈ సందర్బంగా ముందుగా ఉదయం 10లకు స్థానికంగా తుది ధశకు చేరుకొన్న ఆర్ఓబి వంతెన పనులను వారు పరిశీలించారు.త్వరితగతిన ఈ పనులు పూర్తి చేయాలని వారు సంబందిత అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల చివరి వరకు వంతెనను ప్రాపారంభిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరగా నిధులు ఇవ్వక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ వంతెన నిర్మాణపనులు చేపట్టడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి వంతెన నిర్మాణానికి నిధలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆల కృతజ్ఞతలు తెలిపారు.త్వరలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,వేముల ప్రశాంత్‌రెడ్డిల చేతుల మీదుగా ఈ వంతెనను ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమా,శ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టిన రసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,యంపీడీఓ శ్రీనివాస్,తహశీల్దార్ జ్యోతి,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,సర్పంచ్ కొండ విజయలక్ష్మీ, ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

**ఆర్టీసి బస్టాండు పరిశీలన..**

దేవరకద్ర ఆర్టీసిబస్టాండును గురువారం జిల్లాకలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్టీసీ అధికారులు బస్టాండు వద్ద పూలె మొక్క అందజేసి వారికి ఘనంగా స్వాగతం పలికారు.బస్టాండు సమీపంలో దుకాణాల నిర్మాణాలు చేపట్టే విషయంలో చర్చించారు.బస్టాండు ఆవరణలో సిసి ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,యంపీడీఓ శ్రీనివాస్,తహశీల్దార్ జ్యోతి,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,ఈఓ సీత్యానాయక్, మూడా సభ్యుడు కరుణంరాజు,నాయకులు మున్నూరు బాల్‌రాజ్, కొండ ప్రశాంత్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,మెడికల్‌షాపు రాము,కొండ శ్రీనివాస్‌రెడ్డి,కొండ భాస్కంరెడ్డి,ఉప్పరిసత్యం,ఉస్కిళ్ళ వెంకట్రాములు,దొబ్బలి అంజనేయులు, యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,జకీ,మధు,కొండారెడ్డి,హన్మంతు,బైండ్లరాలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో నిరుపేదల జీవితాల్లో నూతన వెలుగులు..

**అంధత్వ రహిత తెలంగాణ సమాజమే కెసిఆర్ లక్ష్యం:సర్పంచ్ వెంకట్రాంరెడ్డి**

**మహ్మదాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని జడ్పీటిసి, ఎంపిపి, సర్పంచ్ వెంకటరామిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం నిరుపేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. అంద్వ రహిత తెలంగాణ సమాజమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం అన్నారు. సర్వేంద్రియాలలో ప్రధానమైనది కన్ను. కావున కళ్లను దుమ్ము, ధూళి వంటి వాటి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలకు వెళ్లి కంటి పరీక్షలు చేసుకోవాలంటే పేద ప్రజలకు శక్తికి మించిన భారం ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. కావున ప్రభుత్వం ని రుపేద ప్రజల కోసం ఎంతో ఆలోచించి కోట్ల రూపాయలు వెచ్చించి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఈ అవకా శాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకుండా స్థానికంగా వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేసుకుని అవసరం అయిన వారికి అద్దాలు, ఉచితంగా ప్రభుత్వమే ఆపరేషన్లు చేపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కంటి వెలుగును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవి రాజ్‌కుమార్‌రెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి హాజి, కో ఆప్షన్ మెంబర్ సలీం, ఉపసర్పంచ్ రామకృష్ణ, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతుగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మికాంత్‌రెడ్డి, కోట్ల రాములు, దేవనోల్ల కృష్ణయ్య, మండల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## దళిత ద్రోహి కేసీఆర్‌కు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే అర్హత లేదు..

**బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్..**

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండ సంజయ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష పిలుపుమేరకు ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కుమార్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజరైన బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ దళిత ద్రోహి కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, మోసపూర్తి హామీలతో తెలంగాణ దళిత సమాజాన్ని మోసం చేశాడని, రాజ్యాంగాన్నే మార్చాలంటూ అహంకారంతో మాట్లాడిన కేసీఆర్ కు ప్రపంచ మేధావి, మహానుభావుడు డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తాకే నైతికత లేదని విమర్శించారు. గత తొమ్మిది సంవత్స రాల్లో ఏరోజు కూడా అంబేద్కర్ జయంతి, వర్ధంతి లకు పూలమాల వేయని కేసీఆర్ ఎలక్షన్స్ దగ్గరకొస్తున్నాయని, నేడు దళితులపై కపటప్రేమ వలకబోస్తున్నాడని, తెలంగాణవస్తే బతుకులు బాగుపడతాయని భావించిన తెలంగాణ సమాజానికి నిరాశే మిగిలిందని, కల్వకుంట్ల కుటుంబానికి తప్ప తెలంగాణ లోని ఏ దళిత కుటుంబానికి న్యాయం జరగలేదని, కేసీఆర్ నియంతృత్వ పాలన అంతమైన రోజే దళితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. దళిత సమాజానికి ద్రోహం చేసిన కేసీఆర్ కు డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే అర్హత లేదని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న సామాజికవేత్తలు గాని శాస్త్రవేత్తలు, సామాజికవేత్తలు గాని అంబేద్కర్ విగ్రహావిష్కరణచేయాలని బీజేపీ పార్టీ తరుపన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బి.కృష్ణ, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా పదాధికారులు డి.నారాయణ, రామన్ గౌడ్, బండారు కుమారస్వామి, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, చిత్తారి ప్రబాకర్, కొమ్ము భారత్, పెద్దిరాజు, మోర్చల రాష్ట్ర నాయకులు రసమోని సాయిరాం, కొమ్ము సామేలు, ద్వారపోగు నారాయణ, కదిరె మధు, అనుజ్ఞా రెడ్డి, ఎండి కరీం, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, పి.ఎం.రాము, పట్టణ అధ్యక్షులు బోయల రాము, ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము, రాయన్న సాగర్, వెంకటేష్ నాయుడు, కృష్ణ గౌడ్, ఓం ప్రకాష్ చారి, భూపతి గౌడ్, నందిమల్ల రవి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

## రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు చేయూతనందిస్తుంది..

**జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్**

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గొర్రెల కాపరులకు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని. ప్రభుత్వం అందిస్తున్న గొర్రెలను ఎవ్వరు అమ్మకూడదని, గొర్రెల కాపరులకు ఉపాధి కల్పించడం కోసం చేయూతనందిస్తుందని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి జిల్లా, మండలం కిష్టగిరి, మెంటపల్లి గ్రామాల్లో గొర్రెల పెంపకందారులకు అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తూ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, మిగిలిపోయిన అందరికి గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. లబ్దిదారుడు వాటాధానం క్రింద రూ.43.750 గొర్రెల కాపరులు వారి బ్యాంకు అకౌంట్ లో జమ చేసుకోవాలని స్పష్టం చేశారు. 1.75వేలతో రెండో విడతలో 20గొర్రెలు పంపిణీ చేయడం జరుగుతందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలో గొర్రెలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. సకాలంలో బ్యాంకు ఖాతాల్లో మీ వాటాదానం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్ బీచుపల్లి యాదవ్, పశు వైద్యాధికారి డా.ఆంజనేయులు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ హరీష్, ఆఫీస్ సిబ్బంది సత్యనారాయణ, గ్రామ గొర్రెల పెంపకందారుల సహకర సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, గ్రామ కార్యదర్శి వెంకటయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ రాములు, ఉప సర్పంచ్ మహేష్, కదుకుంట్ల గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య యాదవ్, కాపరులు బాలరాజు యాదవ్, చిన్న బాలస్వామి యాదవ్, కురుమన్న యాదవ్, భారీములు యాదవ్, రాములు యాదవ్, సహదేవుడు యాదవ్, జయరాములు యాదవ్, కురుమన్న యాదవ్, బీచుపల్లి యాదవ్, కురుమన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కురుమూర్తి యాదవ్

## భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను
## కాపాడుకునే అవసరం ఎంతైన ఉంది:జూనియర్ సివిల్ జడ్జి వై.జానకి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను కాపాడుకునే అవసరం ఎంతైన ఉందని జూనియర్ సివిల్ జడ్జి వై.జానకి అన్నారు. గురువారం పెద్దగూడెం తాండాలో నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బారాత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. బారత సమాజంలో ప్రతి పౌరుడు విద్య హక్కుతో పాటు జీవించే హక్కును కల్పించారని తెలిపారు. మహిళలు గృహహింస నిరోధక చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. న్యాయ స్థానంలో పేదలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నారని ఈ సేవలను పొందాలని సూచించారు. పౌరులు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకుంటే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై చంద్రమోహన్, న్యాయవాదులు ఉత్తరయ్య, తిరుపతయ్య, ప్రవీణ్, నరేందర్, సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ 31వ వార్డుకు చెందిన లబ్దిదారులు అబ్దుల్ రషీద్ తండ్రి ఇమామ్ సాబ్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు సీఎం సహాయనిధి రూ. 12 వేలు చెక్కును ఇప్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

**దేవరకద్ర,ఎప్రిల్ 13 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 1860 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2156 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1563 ధర పలికింది. అలాగే 200 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1703 ధర పలికింది. అతి తక్కువగా రూ.1421 ధర పలికింది. అలాగే 88 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5889 ధర పలికింది. అతి తక్కువగా రూ.5709 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఊర్కొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన మాద్గుల బస్వ లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. డీఎన్ఆర్ సేవా బృందంచే విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాడ సంతాపం వ్యక్తపరుస్తూ మృతుడి అంత్యక్రియలకై సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని డీఎన్ఆర్ సేవా బృందం పరామర్శించి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి డీఎన్ఆర్ తరుపున అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మధురెడ్డి, శివారెడ్డి, ప్రవీణ్, అంజి, హరీష్ తదితరులు ఉన్నారు.



## దేవరకద్ర ఎస్ఐకి దేవరకద్ర నేతల సన్మానం

**దేవరకద్ర,ఎప్రిల్ 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొత్త ఎస్ఐగా పదవిబాధ్యతలు చేపట్టిన జి.వెంకటేశ్‌కు గురువారం దేవరకద్ర నాయకులు ఘనంగా సన్మానించారు.మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాముల అధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలసి పూలమాలు వేసి శాలువాలతో వారు సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,నాయకులు రామకృష్ణ,మెడికల్‌షాపు రాము,గౌస్,బైండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి కాంగ్రెస్ సమావేశంలో ప్రదీప్‌గౌడ్

**దేవరకద్ర,ఎప్రిల్13 ప్రభాతవార్త:** భువనగిరిలో గురువారం జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల హాథ్ సే హాథ్ జోడో విస్తృతస్థాయి సమావేశంలో దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,జోడో ఇంచార్జి కాటం ప్రదీప్‌గౌడ్‌గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా రహదారి బంగ్లాలో డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రదీప్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రదీప్‌గౌడ్ ప్రసంగించారు.బీఆర్ఎస్,బీజేపి పార్టీల విధానాలను ఆయన దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గొల్లకురుమల,సంక్షేమానికి పెద్దపీట : మంత్రి

**మొదటి పేజీ తరువాయి భాగం...**

కాలనీలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. మైనార్టీ సంక్షేమానికి సర్కార్ కట్టుబడి ఉందని, రంజాన్ పండుగకు పేద ముస్లింలకు కానుకలు పంపిణీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహెమాన్,వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేశ్, ఫ్లోర్ లీడర్ షబ్బీర్ పాల్గొన్నారు.



## తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం..

**డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ**

**లింగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి అంటూ ఏమీ జరగలేదని డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారామచంద్రస్వాముల వారికి ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయ ప్రాంగణంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే దేవాలయాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు మాతోనే దేవాలయాలు అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేవాలయానికి కొంత డబ్బులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే మా బలగం

- ప్రతి కుటుంబానికి తెలంగాణ సంక్షేమ పథకాలు
- మూడోసారి సీఎంగా కేసీఆర్ విజయం తథ్యం: వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పోతుగంటి రాములు


సమావేశంలో హాజరైన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, పాలకవర్గం కమిటీ సభ్యులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే మా బలగమని, ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రతి సంక్షేమ పథకం అందుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి తదితర పథకాల కింద ప్రజలకు సహాయం అందుతుందని మంత్రి వివరించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన గులాబీ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,ఎంపీ పోతుగంటి రాములు,ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగోళి శ్రీనివాసరెడ్డి,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండావిష్కరణ చేపట్టారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలను, నాయకులను దగ్గరకు చేసేందుకు నిర్వహించారని, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉదయం నుంచి మొదలుకొని మధ్యాహ్న భోజనం చేయించి, రాత్రి వరకు సభను కొనసాగించి ఆత్మీయంగా మాట్లాడుకోవాలి కానీ ఇతరులను సమావేశాలకు తరలించి మధ్యాహ్నం వరకు సభలు ముగించడం ఆత్మీయ సమ్మేళన ఉద్దేశం కాదని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న గ్రామాలను బట్టి 3 లేదా అంతకు మించి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి కానీ ఒకటి, రెండు నిర్వహించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ముగిసాయనిపించుకోవడంసరైందికాదన్నారు. సీమాంధ్ర ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుక బడిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ముఖ్య మంత్రి కెసిఆర్ ఉద్యమ సమయంలో చావు అంచుల దాకా వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన రథసారథి అని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి పాలనలో 9 ఏళ్లలో రైతులకు 24 గంటల పాటు విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు వంటివి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం సంస్థలను అమ్మి ఆదాని అంబానిల కార్పోరేట్ స్థాయి కంపెనీలకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తుందని అంతేకాక మేధావులు, రచయితలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తున్నారని, సింగరేణి, విశాఖ ఉక్కు కర్మాగారాలను ప్రధానమంత్రి, మోడీ, హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో తన మిత్రుడు ఆదానికి అమ్మేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తొమ్మిదేళ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని మహిళలకు ప్రాధాన్యత కల్పించిందని అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రతిఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటివసతి కల్పించిందని రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అర్హులైనవారికి పింఛన్లు అమలు చేస్తుందని వచ్చే6 నెలల్లో జరిగే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని పార్టీలో స్థానిక ఎమ్మెల్యే అందరిని కలుపుకుపోయే విధంగా చూసుకోవాలని వివరించారు.

**మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం..**
వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని కల్వకుర్తి పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు,ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్,జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయ్‌గౌడ్, వైస్ చైర్మన్ మందా రాజేంద ర్‌రెడ్డితో పాటు పాలక వర్గం సభ్యులచే మార్కెట్ కమిటీ కార్యదర్శి భగవంతు ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## కేసీఆర్‌కు డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత లేదు

◆బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి శివ శంకర్ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని కేసీఆర్ కు దళితులు గుర్తువస్తున్నారని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 9ఏళ్ల నుండి ఒక్క రోజు ఆయన అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్న ట్యాంక్ బండ్ మీద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వం తరుపున పూలమాల వేసి నివాళి అర్పించే ఆనవాయితీ ఉండేదని కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎందుకు రాలేదో దళిత సమాజానికి సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. నిజంగాదళితుల మీద ప్రేమ ఉంటేదళితుల మీద జరుగుతున్న దాడులను, ఆకృత్యాలను ఎందుకు ఆపలేకపోతున్నారో అని తెలపాలని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన కేసీఆర్ కు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించే అర్హత లేదని, రాష్ట్రంలో ఉన్న దళిత మేధావులు, యువకులు ఒక్క ఆలోచించాలని, కేసీఆర్ చేతిలో మరోసారి దళితులను మోసం చేయడానికి కేసీఆర్ వస్తున్నాడుకాబట్టి దళిత సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి ఆశన్న, మండల కార్యదర్శి ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్,బీజేపీ నాయకులు బండారి శ్రీను పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

**అడ్డాకుల,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త టంకరి శ్రీనివాసులు మాతృమూర్తి టంకరి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డిఎల్లమ్మ పార్థి వదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీనాయకులు చంద్రమోహన్‌రెడ్డి, బి.దేవేందర్‌రెడ్డి, డి.శ్రీనివాస్‌యాదవ్, చక్రపాణి,టంకరి వెంకటేష్,మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ


రంజాన్ కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని, రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఇబ్బం దులు లేకుండా ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు ప్రతి ఏడాది సీఎం కేసీఆర్ రంజాన్ కిట్స్ అందజేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ,ఆమనగల్లు, మాడ్గుల,కడ్తాల్, తలకొండపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ నేతలకు రంజాన్ కిట్స్‌ను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లో నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్స్ అందించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేష్‌కుమార్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, జెడ్పీటీసీలు ధ్యాప విజితా రెడ్డి, జర్పుల దశరథ్‌నాయక్, నాయకులు బాలయ్య, మీర్ తాహేర్ అలీతో పాటు మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్‌వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగరాజు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ఎస్‌వీఎంఆర్ డిగ్రీ కళాశాలల వార్షికో త్సవం గురువారం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వ హించడం జరిగింది. విద్యార్థులు ఇప్పుడున్న పోట ీప్రపంచంలో విజయం సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి పెట్టా లని అందరు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ రామారావు మాట్లాడుతూ ముఖ్యంగా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి వారి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాల ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల్లి పాల్గొని అలరించారు.అదేవిధంగా వార్షికోత్స వంలో బాగంగానిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. కళాశాల డైరెక్టర్స్ చాంద్ పాష, చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

*సింగోటం, గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్‌లో నష్టపోయిన*

## రైతులకు ఎకరానికి రూ.40లక్షలు ఇవ్వాలి



**వీపనగండ్ల,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** సింగోటం, గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ లో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40లక్షలు ఇవ్వాలని భూ నిర్వాసితుల పోరాట నాయకు రామచంద్రయ్యగౌడ్, బాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగోటం, గోపాల్‌దిన్నె లింకు కెనాల్ భూనిర్వాసితుల పోరాటకమిటీ ఆధ్వర్యంలో కొర్లకుంట గ్రామంలో రైతులతో కలిసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల పోరాట కన్వీనర్ రామచంద్రయ్యగౌడ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ కొర్లకుంట గ్రామంలో బుధవారం పోలీసు బలగాలతో, రైతు లకు ఇష్టం లేకుండా వారి పొలంలో సర్వే చేయడం వల్ల రైతులు ఆందోళన గురి కావడం జరిగిందని, ఈ రకంగా చేయడం సరైన పద్ధతికాదని వారు అన్నారు. ఒకవైపు బహిరంగ మార్కెట్ లో ఎకరా రూ.15లక్షల నుండి రూ.20లక్షలు కొనుగోలు చేస్తున్నారని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న రైతులకు ఎకరాకు బహిరంగ మార్కెట్ కు నాలుగింతలు కలిపి రూ.40 లక్షలు ఇస్తేనే రైతుకు సరైన నష్టపరిహారం ఇచ్చినట్లు అని అన్నారు. లేదంటే భూమికి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరా రు.లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్‌నాయక్, వర్షానాయక్, వెంకట య్య, కృష్ణయ్య, భగవంతు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డా.బీ.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు

**వనపర్తిప్రతినిధి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** భారత రత్న డా.బీ.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిఉత్సవాలు శుక్రవారం ఉదయం 10గంటలకు దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిని నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్లను గురువారం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబరుకు సమాచారమందిచాలన్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రమాదాలు సంభవిస్తాయని, అలాంటి ప్రదేశాలను గుర్తించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ప్రయాణించి సంచరించేటప్పుడు తప్పని సరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. వారం రోజుల పాటు అన్ని పట్టణాల్లోని బస్టాండ్ల వద్ద,ప్రజలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయు ధర్నా


కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయు నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మనువాదాన్ని మట్టు పెడదామని, వాక్ ఫర్ సోషల్ జస్టిస్ 10కె పేరుతో సామాజిక న్యాయం కోసం సీఐటీయు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగవరం తాండ నుండి నాగవరం, పాత బస్టాండ్, రాజీవ్ చౌక్, వనపర్తి డిపో, ఆర్డీఓ ఆఫీసు నుండి మర్రికుంట జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 10కిమీ గురువారం పాదయాత్ర చేయడం జరిగింది. దళితులు. గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, కుల వివక్షలను వ్యతిరేకంగా పోరాడే ప్రజా సంఘాలకు అండగా కార్మికవర్గం నిలవాలని కార్మికులు, ఉద్యోగులు అంతా సంఘీభావ ఉద్యమాలకు నిలబడాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్లు హింస ఈ కాలంలో పెరిగిందని, మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఉన్న పట్టణంలో ఆవుల మాంసం వలుస్తున్నారనే నెపంతో నలుగురు దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టారని అన్నారు. ఒక దళితుడు గుర్రం ఎక్కడ అని కింద పడేసి కొట్టి చంపారని,బీజేపీ ప్రభుత్వం వేలసంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలనే ప్రయత్నం చేస్తుందని అన్నారు. మతం పేరుతో, దేశభక్తి ముసుగులో ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నారని అన్నారు.దళితులపై, మహిళలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని అన్నారు.దీనికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పాదయాత్ర నిర్వహించామని తెలిపారు.దేశ ప్రభుత్వ సొత్తును మొత్తం తాబేదారులకు కట్టబెడుతుందని అన్నారు.దళితులు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీలు, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు బీజేపీ ప్రభుత్వం గండికొడుతుందని అన్నారు.దీనికి వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజలు ఐక్యమై పెద్దఎత్తున ఉద్యమించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, మన ధర్మాన్ని మట్టుపెట్టాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, కోశాధికారి శారద, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కారయదర్శి బుచ్చమ్మ. నాగవరం హమాలీ సంఘం అధ్యక్షుడు రాములు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం కార్యదర్శి ముంత రాములు,ఇండ్ల స్థలాల పోరాట నాయకురాలు ఉషమ్మ, నారాయణమ్మ, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, హమాలీలు అధిక సంఖ్యలె పాల్గొన్నారు.

## శాఖాపూర్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

**అడ్డాకుల,ఏప్రిల్13 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నాగార్జున రెడ్డి, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి లు వంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారని దాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోద జయన్న గౌడ్, తహసిల్దార్ శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి మహేశ్వర్ నాయకులు, ఎం.యాదయ్య, వెంకట్‌రాములుగౌడ్, వెంకట్‌రెడ్డి,రాంరెడ్డి, కురుమూర్తి, కాంతయ్యయాదవ్, డా.వీరస్వామి, భాస్కర్, ఏఎన్ఎం లలిత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే


వల్లూరులో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ఇటిక్యాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ సంతాన వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతు సంబరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రైతుల గ్రామస్తులు సంతోషంతో జరుపుకునే బండలాగుడు పోటీలను అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహంను స్థానికులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులువేణుగోపాల్‌నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మారెడ్డి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాలు


దున్నేవాడిదే భూమి అన్ని నినదిస్తున్న రైతులు

**వీపనగండ్ల,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అకిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం తెలంగాణ రైతు సంఘం వీపనగండ్ల మండలం గోపల్‌దిన్నె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వహిచడం జరిగింది. రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు డి.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దున్నేవాడికే భూమి, ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలనే నినాదంతో 1936 ఏప్రిల్ 11న స్వాతంత్రోద్యమంలో భాగంగా అచల భారత కిసాన్ సభ ఏర్పడిందని అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర గ్రామీణ పేదల్ని సంఘటిత పరిచిందని అన్నారు. భూస్వామ్య విధానాన్ని సములంగా రద్దు చేయడం, దున్నేవాడికి భూమి ఇవ్వడం,పేద రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యత పునాదిగా రైతాంగాన్ని ఐక్యపరిచిందని వెంకన్న అన్నారు. రైతు సమస్యలపై ఆందోళన నిర్వహించడం, ఇతర వర్గాల పోరాటాలకు సంఘీబావం తెలిపిందని అన్నారు. వడీ ప్రమాణాలు కోసం గ్రామీణ ప్రజల సాంస్కృతిక అభివృద్ధి కోసంపాటుపడుతుందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను ఢిల్లీలో రైతాంగ పోరాటం ఫలితంగా ఉపసంహరించబడ్డాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, కనీస మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నాయకులు బాలస్వామి, చంద్రయ్య, వెంకటమ్మ, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు కొంతం గోవర్ధన్‌రెడ్డి


అంగన్వాడీ కేంద్రంలో రికార్డు పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు

**వనపర్తి రూరల్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో అంగన్వాడీ స్కూల్ లో ఆకస్మికంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు కొంతం గోవర్ధన్ రెడ్డి తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింత మహిళలకు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, బాలామృతం తప్పకుండా అందించాలని, పౌష్టికాలతో కూడిన ఆకు కూరతో కూడిన వేడి వేడి భోజనం అందించాలని ఆయన సూచించారు. రక్త హీనతతో బాధపడుతున్న మహిళపట్ల శ్రద్ధ వహించాలని తగు సూచనలు చేయాలని ఆశ వర్కర్స్‌తో తగు ఆరోగ్యపరమైన సలహాలు తీసుకొని వాటిని పాటించాలని తెలిపారు. చిన్నారుల పట్ల అత్యంత శ్రద్ధ పెట్టాలని, బరువు ఎత్తులను ప్రతినెల నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు అదనపు న్యూట్రిషియన్ తో కూడిన భోజనం అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి అంగన్వాడీ స్కూల్‌లకు అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందిస్తుందని కాబట్టి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, దేశంలోనే మన అంగన్వాడీ స్కూల్‌లకు మంచిపేరు ఉంది కాబట్టి మహిళ స్త్రీ సంక్షేమ అధికారులు తరుచుగా సందర్శించాలని ఆయన ఆదేశించారు. గర్భిణీ మహిళ అచల, బాలింత జ్యోతి లను భోజనం, పాలు, గుడ్లు, బాలామృతం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు గదిని పినాయిల్ తో శుభ్రం చేయాలని, పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కోడి గుడ్లు చిన్న సైజులో ఉండడంతో సభ్యులు ఆగ్రహం చెందారు. లేనిచో గ్రుడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీడీపీఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ నిర్వహణ బాగుందని, పిల్లలు అందరు హుషారుగా కనిపించారని ఆయన అన్నారు.

## శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి జాతర సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** గట్టు మండలం బల్గెర గ్రామంలో దిగంబర స్వామి జాతర సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్‌ను జడ్పీటిసి బాసు శ్యామల, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆదిగంబర స్వామి ఆశీస్సులు గ్రామంపై ఉండాలని అందరు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామస్తులందరు ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్తులందరు తమ పిల్లలను పాఠశాలలకు పంపించి అక్షరాస్యతో మన గ్రామాన్ని ముందుకు తీసుకురావాలని గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన తమ వంతు సహకారాన్ని పూర్తిగా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాసు హనుమంతునాయుడు,ఎపిటిసి రూపావతి, కిష్టప్ప, కుర్వ బజారి,బాసునాయుడు, రామకృష్ణ,బాసుగోపాల్, డిఆర్ నాయుడు, బుగ్గల్, పొగాకు ఈరన్న, నలగట్టు రాముడు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీటిసి

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**వీపనగండ్ల,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో రజక సంఘం యువ కులను బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామం లోని రజక సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, 30మంది సభ్యులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినకంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. సీఎం కేసీఆర్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన హెచ్‌పి గ్యాస్ కార్యాలయం ప్రారంభోత్సవం

**మక్తల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** హెచ్‌పి గ్యాస్ కార్యాలయం ప్రారంభో త్సవం సందర్బంగా గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారులకు ఉచిత స్టవ్ సర్వీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వినియోగదారులకు గ్యాస్ వినియోగం ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సురక్ష పైప్‌ను మార్చు కోవాలని తెలియజేశారు.గ్యాస్ వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఐదు కేజీల హెచ్‌పి గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం మక్తల్‌లోని రేషన్ షాపు దగ్గర ప్రారంభించడం జరిగింది. లబ్దిదారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోపరచుకోవాలని అన్నారు.ప్రతిఒక్క వినియోగదారులు ఈ సదవ కాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ భవనాన్ని సంగంబండరోడ్డు కేరళ స్కూల్ పక్కకు మార్చడం జరిగిం దని వినియోగదారులు గమనించాలని హెచ్‌పి గ్యాస్ ప్రొ॥ శాంతయ్య తెలి పారు. డిస్ట్రిబ్యూషన్ వివరాల కొరకు రేషన్ డీలర్‌ను గాని తమ కార్యాల యంలో గాని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ సీనియర్ సేల్స్ మేనేజర్ యువ వశిష్ట, మక్తల్ సిఐ సీతయ్య, మాగనూరు జడ్పీటిసి వెంకటయ్య, టిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు రేషన్ డీలర్ అమరేందర్,రామలింగం,రమేష్,బాలరాజు,సురేష్‌గౌడ్, ఊరకొండ శ్రీనివాస్, కోరి మారెప్ప, చిన్న హనుమంతు, జుట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల చేయూత..రోగులకు ఆసరా

**అలంపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** రాజోలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20మంది క్షయ వ్యాధి రోగులకు రాజోలి గ్రామానికి చెందిన దాత లు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. రాజోలి గ్రామ సర్పంచ్ వెంకటే శ్వరమ్మ, జడ్పీటిసి కో ఆప్షన్ మెంబర్ నిశక్,చేనేత కార్మికులు సంఘం సెక్రెటరీ వీరేష్, ఎఎన్ఎం మద్దమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, గజేంద్రరెడ్డి, మాన్‌దొడ్డి హాసన్ తదితరులు బియ్యం, కందిపప్పు, కూరగాయలు,మంచినూనె, సబ్బులు,చింతపండు,ఉల్లిగడ్డలు, చక్కెర, కారం తదితర నిత్యావసర సరుకుల పంపిణీ చేశారని రాజోలి ప్రాథమి ఆరోగ్య కేంద్రం టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో రాజోలి మండలం తహసిల్దార్ శ్రీనివాసశర్మ, పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, ఎఎన్ ఎంలు, ఆశావర్కర్లు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

**గండీడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పాత పెన్షన్ పునరుద్దరణకై టిఎస్‌పిఎస్ ఈయు మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం కాన్స్టిట్యూషనల్ మార్చ్‌లో భాగంగా మన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలోని అమరవీరుల స్థూపం నుండి ఉద్యోగ, ఉపా ధ్యాయుల ర్యాలీ ప్రారంభమై పాత డీఈఓ కార్యాలయం నుండి ఎర్రసత్యం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా నుండి బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగే పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్‌లో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఇప్పటి వరకు సిపిఎస్ విధానంలో రిటైర్ అయిన దాదాపు 2000ల ఉద్యోగులకు వస్తున్న పెన్షన్ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా, వృద్ధాప్య పెన్షన్‌ల కంటేకూడా తక్కువని, ఉద్యోగులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత లేకుండా చేస్తున్న ఈ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల టిఎస్‌సిపిఎస్ఇయు జిల్లా బాధ్యులు నర్సింహారెడ్డి, లాలయ్య, హెచ్‌ఎం ఆనంద్, అనిల్, గంగయ్య, పెంటయ్య, వెంకటయ్య, రేణుకలు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని పట్ల గౌరవంతో మెలుగుతూ సానుభూతి చూపుతూ పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించే విధంగా రిసెప్షన్ వర్టికల్ అధికారులు ప్రవర్తించాలని, బాధితుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదుని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి బాధితులకు రిసీప్ట్ ఇవ్వాలని, ఫిర్యా దులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచకూడదని ఎస్సై పర్వతాలు సూచించారు. గురువారం జిల్లాపోలీస్ కార్యాలయంలోని ఈ లెర్నింగ్ సెంట ర్‌లో రిసెప్షన్ వర్టికల్ శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో రిసెప్షన్ వర్టికల్ ఇంఛార్జి అధికారి ఎస్సై పర్వతాలు రిసెప్షనిస్టులకు వారి వృత్తి నైపుణ్యంను మెరుగుపరిచేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో రోజు వారిగా ఎన్నెన్ని ఫిర్యాదులు వస్తాయి, వాటిని ఎలా స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడం,రిసిప్ట్ ఇవ్వడం వారితోఎలా మాట్లాడుతున్నారు. కార్యక్రమం లో జిల్లా వర్టికల్ ఇంచార్జి ఎస్సై పర్వతాలు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేష న్‌ల రిసెప్షన్ అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

● అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్పంచ్ రవి

**ఇటిక్యాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు చేపట్టిన గులాబీ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలతో నియోజ కవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేని మీ పార్టీలోనే వర్గ విభేదాలు పెట్టుకుని వేదికలపై కొట్లాడుకోవడం దేనికి నిదర్శనమని అధికార పార్టీనాయకుల మధ్య వర్గ విభేదాలు, లుకలుకలు ఉన్నట్లు బుధవారం జరిగిన ఇటిక్యాల మండలం కొండేరు ఆత్మీయ సమ్మేళనంలో బయట పడిందని అది ఆత్మీయ సమ్మేళనం కాదని అలంపూర్ ప్రజలను మోసం చేసే సమ్మేళనంగా మారిందని అలం పూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి విమర్శించారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేవలం పదవుల కోసం రాజకీయాలు చేస్తూ అలంపూర్ అభివృద్ధిని మరిచిపోయి మీ రాజకీయాల కోసం ప్రజల మధ్య కార్యకర్తల మధ్య తగాదాలు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న అధికార పార్టీ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. అంతేకాక ఉపాధి,ఉద్యోగ అవకాశాలు నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు అందించేందుకు పోటీ పడాలని కానీ అధికార పార్టీ నాయకులు అభివృద్ధి, సంక్షేమం, మరిచి మీ పదవుల కోసం, కమిషన్ల కోసం అలంపూర్ ప్రజలను అడ్డుపెట్టుకుని, కార్యకర్తలను మోసం చేస్తూ అధికార పార్టీ నాయకులు వేదికలపై ఒకే పార్టీలో ఉంటూ వర్గ విభే దాలుగా ఏర్పడి రచ్చకెక్కి అలంపూర్ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్రంలో ఏ జిల్లాకు రాని పదవులు మన జిల్లాకు వచ్చాయని దమ్మొంటే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని అలంపూర్‌లో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద 3 రిజర్వాయర్లను పూర్తిచేసి అలంపూర్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వంతో కొట్లాడాలని అదేవిధంగా అలంపూర్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు అలంపూర్ చౌరస్తాలో 100 పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు, ప్రజలకు ఉపాధికి ఎలాంటి లోటు లేకుండా గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభు త్వంతో ప్రజాప్రతినిధులు కొట్లాడాలని సూచించారు. 2014 వ సంవత్స రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో దళితుని ముఖ్య మంత్రి చేస్తానని హామీ ఇచ్చి కెసిఆర్ కుటుంబం గద్దెనెక్కిందని ఎన్నికలు వస్తుండడంతో దళితుల ప్రేమ పొందాలని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని అంబేద్కర్ విగ్రహం ఎప్పుడో ఏర్పాటు చేయాలని కానీ ఇంతకాలం ప్రజలను, దళితుల ను మోసం చేస్తూ వస్తున్నారని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్క ర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కెసిఆర్‌కు లేదని విమర్శించారు. ఇప్పట కైనా అలంపూర్ నియోజకవర్గ ప్రజలు మనల్ని మోసం చేస్తున్న అధికార పార్టీ నాయకులకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని నియోజకవర్గఅభివృద్ధిపై ప్రజలు ప్రశ్నిస్తూనే ఉండాలని వారు పిలుపునిచ్చారు.

# అలంపూర్ కృష్ణానదిపై 40 టీఎంసిల రిజర్వాయర్ త్వరలో ఏర్పాటు

### ▶▶ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

**అలంపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అలంపూర్,కొల్లాపూర్ ప్రాంతాలకు సాగునీటి కోసమే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల అనుసారం గొందిమళ్ల దగ్గర స్థల పరిశీలన హ్యాట్రిక్‌తో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి అన్నారు. జిల్లాలోని అలంపూర్ మండలం గుందిమళ్ల గ్రామం పుష్కరఘాట్ దగ్గర కృష్ణానదిపై 40 టిఎంసిల రిజర్వాయర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని త్వరలో ఆ పనులు జరుగుతాయని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆ రిజర్వాయర్‌తో అలంపూర్, కొల్లాపూర్ ప్రాంతాలన్ని సస్యశ్యామలం అవుతాయన్నారు. ఈ పనులన్ని ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఆదేశాల అనుసారం ఈ ఐదేళ్లలో పూర్తి చేస్తామన్నారు. జోగులాంబ ఇరిగేషన్ పేరు పెట్టాలని ప్రస్తుతం నిర్ణయించారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలోని గుందిమల్ల దగ్గర కృష్ణానదిపై రిజర్వాయర్ ఏర్పాటుకు స్థలా న్ని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పరిశీలించారు.రిజర్వాయర్‌కు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించి నివేదికను అందిస్తే త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెట్టెంపాడు రిజర్వా యర్ పెండింగ్ పనులను 300 కోట్లతో పూర్తి చేయుటకు ప్రణాళిక పూర్తయిందని ఆపనులు కూడా త్వరలో పున: ప్రారంభం అవుతాయన్నారు. ఈ నెట్టెంపాడు నుండి ఆర్డీఎస్ కాలువకు లింకు కలిపి అలంపూర్ ప్రాంతానికి సాగునీరు అందిస్తామన్నారు. ఎటువైపు నుండైనా అలంపూర్ ప్రాంతాన్ని కోనసీమగా అభివృద్ధి చేయాలన్న ముఖ్య మంత్రి ఆశయమని ఆ లక్ష్యాన్ని నెరవేర్చె దిశలో మేము కూడా ముందుంటామన్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై చల్లా వెంకట్రామిరెడ్డి విరుచుకుపడ్డారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో13 నియోజకవర్గాల అభ్యర్థుల ను ఓడిస్తామన్న జూపల్లిని ముందుగా గెలువు ఆ తర్వాత మిగతా నియోజకవర్గాల గురించి ఆలోచించు అలంపూర్ నియోజకవర్గంలోని అంతర్గత విభేదాల ఆత్మీయ సమ్మేళనల్లో విభేదాలు బయటపడుతున్న వైనంపై మాట్లాడుతూ ఏ కుటుంబంలోనైని చిన్న చిన్న గొడవలు జరగడం సర్వసాధారణమని అందరిని కలుపుకుంటూ అలంపూర్ అభివృద్ధి వైపు ముందుకు కదులుతామన్నారు. చల్లా వెంకట్రామిరెడ్డి పర్యటన మొత్తంలో స్థానిక ఎమ్మెల్యే అబ్రహాం పేరును ప్రస్తావించపోవడం తీవ్ర చర్చకు దారితీసింది. వచ్చే ఎన్నికల్లో అలంపూర్ అభ్యర్థిని సీఎం కెసిఆర్ చెప్పిన వారిని గెలిపిస్తామి మీడియా సమావేశంలో తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా హ్యాట్రిక్ సాధించి మరోసారి గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను చూస్తామని ధీమా వ్యక్తం చేశారు.



రిజర్వాయర్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

### ఎన్నికల ఓటరు జాబితా నుంచి

## సరైన విచారణ లేకుండా పేర్లను తొలగించరాదు

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా జాబితా నుంచి తొలగించిన పేర్ల ను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎన్నికల అధికారిలతో ఆయన ఓటర్ల జాబి తాపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒకటి కంటే ఎక్కువ కలిగినవి, మృతి చెందిన ఓటర్లు, స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు అయితే తొలగించిన పేర్లను పున: పరిశీలించాల్సిందిగా సూచించారు. పేర్ల తొలగింపులో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి పేర్లను తొలగించడానికి మరణ ధృవీకరణ పత్రం, ఫారం 7క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.స్థానికంగాలేకపోవడం వంటి విషయంలో సంబంధిత చిరునామాకు నోటీసు ఒకటికి రెండుసార్లు పంపించి పూర్తి విచారణ అనంతరమే పేరు తొలగించాలి ఉంటుందన్నారు. ఎన్ఎస్ఆర్ నిబంధనల ప్రకారం క్షేత్ర స్థాయిలో విచారణలు చేపట్టాలని సూచిం చారు. ఓటర్ నమోదుకై ఎస్.ఎస్.ఆర్ తర్వాత వచ్చిన ధరఖాస్తులను బీఎల్ఓల ద్వారా పరిశీలన చేయించి పోర్టల్‌లో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీఓలునాగలక్ష్మి,హన్మనాయక్,పాండునాయక్, ఎన్నికల సూపరింటెం డెంట్‌రవికుమార్, కరుణాకర్, అశోక్, తహసీల్దార్ల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## కేసుల పరిశోధన త్వరితగతిన చేపట్టాలి

- నేర సమీక్షలో జోగులాంబ జోన్ -7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ - పాల్గొన్న ఎస్పీ నరసింహ





మాట్లాడుతున్న డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, చిత్రంలో ఎస్పీ నరసింహ, సమావేశానికి హాజరైన అధికారులు, సిబ్బంది

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** క్రైం కేసుల విష యంలో నేర పరిశోధన త్వరితగతిన చేపట్టాలని జోగుళాంబ జోన్ -7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో చేపట్టిన నేర సమీక్షలో ఎస్పీ నరసి ంహాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపడడంతో పోలీసుల పాత్ర ఎంతో ఉంటుందని, వాహనదారులు నియమ నిబంధనల ప్రకారం నడుచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాల విక్రయం, రవాణా, నిల్వ చేసిన వారిపై నిఘా పెంచాలన్నారు. రైతు లకు మేలు రకం విత్తనాలు అందేలా చూడాలన్నారు. పేలుడ పదార్థాల అక్రమ నిల్వలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. సీసీటీఎన్ఎస్‌లో సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన మొదటి మూడు పోలీస్ స్టేషన్లు, ఒక సర్కిల్ కార్యాలయం (భూత్పూర్ సర్కిల్, మహబూబ్‌నగర్ టూ టౌన్, మహబూబ్‌నగర్ వన్ టౌన్)ఎస్‌హెచ్‌వోలకు సీఐ,సీసీటీఎన్ఎస్ ఆపరేటర్‌లకు ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు,సురేశ్‌కుమార్,డీఎస్పీలు మహేశ్,జీవీ రమణారెడ్డి, ఆదినారా యణ,మధు, లక్ష్మణ్,రామారావు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిరంతరం కృషి చేయాలి

● గద్వాల జిల్లా ఎస్పీ కె. సృజన ● పెండింగ్ కేసులపై నెలవారి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వారా పారద ర్శకమైన విచారణ చేపట్టాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి అంశాన్ని కూలంకశంగా పరిశీలించి ఫైనల్ చేయాలని జిల్లా ఎస్పీ కె. సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాల యంలోని సమావేశ హాల్‌లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా పెండిం గ్‌లోఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెసి గేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి,ఏఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నా రు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలని, పెండింగ్‌లో ఉన్న దొంగతనం కేసులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. కేసుల చేదన లో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలని, పెరుగుతున్న టెక్నా లజీపి అందిపుచ్చుకోవాలని అన్నారు. సిసిటిఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ ప్రతిరోజు మానిటర్ చేయాలని సంబంధిత ఎస్సైలకు సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్‌లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాల నియంత్రణ గురించి పోలీస్ కళాబృందం ద్వారా గ్రామాలలో ప్రజలకు విరివిగా అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్స్‌కు, సైన్‌బోర్డ్‌కు ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి పెయింటింగ్ వేయించాలని అవసరమైన చోట కొత్తగా ఏర్పాటు చేయడం వంటివి చేయాలని ట్రాఫిక్ ఎస్సైకు సూచించారు. 44వ జాతీ య రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యల లో భాగంగా హైవే అథారిటీ వారితో మాట్లాడి అక్కడక్కడ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, సైన్‌బోర్డు, బారికేడ్స్, రంబుల్స్, రోడ్డుకు సంబంధించిన చిన్నచిన్న మార్పులను, ఇతర పనులను వెంటనే చేయిం చాలని అలంపూర్ సిఐని ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్ సిబ్బందితో నిరంతరాయంగా ప్రొయాక్టివ్‌గా గస్తీ నిర్వహిం చాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడానికి అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని పట్ల స్నేహపూర్వకంగా విచారణ చేపట్టి వెంటనే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈనేర సమీక్షా సమావేశంలో కార్యాలయ ఎఓ సతీష్‌కుమార్, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిసి ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు,గద్వాల సిఐచంద్రశేఖర్, అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఆర్ఐ నాగేష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డిసిఆర్బీ, సిబ్బంది, ఐటి సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



నెలవారి సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మక్తల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కృష్ణా మండల కేంద్రంలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రజలు మత్తుపదార్థాలు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యాలు నాశనంతో పాటు, ఇంట్లో ఆర్థిక సమస్యలు వాటి వల్ల గొడవలు ఇలా మత్తు పదా ర్థాల వలన అనేక కారణాల వల్ల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉందన్నారు. కావున ప్రజలు మత్తు పదార్థాలకు గంజాయి, డ్రగ్స్, పొగాకు, గుట్కాలు మొదలగు వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ రాధామాధవ్, ప్రజలు,గ్రామ పెద్దలునరసింహచారి,నారాయణభట్, నగేష్ కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాబృందం



## పెద్దమ్మ ఆశీస్సులతో అందరు బాగుండాలి

కడుకుంట్లలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ.2లక్షలు ఇచ్చిన ఎంపీపీ మేఘారెడ్డి



కడుకుంట్లలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ.2లక్షలు అందజేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అందరు బాగుండాలని కడుకుంట్ల గ్రామస్థులు ఐక్యంగా ఉండి పెద్దమ్మ గుడిని నిర్మిం చడం హర్షించదగ్గ విషయమని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. గురువారం జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి లతో కలిసి కడుకుంట్ల గ్రామాన్ని సందర్శించారు. కడుకుంట్ల గ్రామంలో నూత నంగా నిర్మాణం చేపట్టబోయే పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ఎంపీపీ మేగారెడ్డి తన సొంతంగా రూ.2లక్షలు సర్పంచ్ భర్త బాలకృష్ణ, గ్రామస్థులకు అందజే శారు. పండుగలు గ్రామాల్లో మంచిని, సోదరభావాన్ని,భక్తిని పెంపొంది స్తాయని గ్రామస్థుల ఐక్యతను ఎంపీపీ మేఘారెడ్డి అభినందించారు. ఈ సంద ర్భంగా గ్రామస్థులు ఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ఉపసర్పంచ్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, శేఖర్, కృష్ణ కుమార్‌రెడ్డి, రావూఫ్,ప్రతాప్ రెడ్డి, శ్రీనివాసులు, ఆంజనేయులు ఉన్నారు.

## కోర్టు నుండి తహసిల్దార్‌కు నోటీస్

**మూసాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మూసాపేట మండలంలోని మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామంలోని దళితుల భూమిని ఆక్రమించాలని చూస్తున్న బిఆర్ ఎస్ సర్పంచ్‌కు అండగా నిలుస్తున్న మూసాపేట తహసిల్దార్‌కు జిల్లా కోర్టు నుంచి నోటీసులు అందాయి. వివరాల్లోకి వెళితే మొహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన లేట్ ఈరనర్సయ్య, చిన్నబాలయ్యతోపాటు వారి కుటుంబ సభ్యులకు సర్వే నంబర్ 91లో ఒక ఎకరా 35 గుంటల భూమి ఊరి అంచున ఇండ్ల పక్కన ఉంది. దానిపై కన్నేసిన సర్పంచ్, ఆమె భర్త కాశీనాథ్ సాగర్ ఇంటి నంబర్ సృష్టించి ఇల్లు కట్టినట్లు ఇంటి నంబర్ కేటాయించారు. ఇంటి నంబర్‌పై వడ్ల హనుమంతుతో పాటు కూతురు స్వప్నకు వారసత్వంగా వచ్చిందని సర్వే నంబర్ లేకుండానే సొంత భూమి ఉన్నట్లు ఇంటి నంబర్‌పై రిజిస్ట్రేషన్ చేయించారు.ఆ రిజిస్ట్రేషన్ భూమి దళితుల భూమిలో ఉన్నట్లు చూపిస్తూ సర్పంచ్ నిర్మల,ఆమె భర్త కాశినాథ్ సాగర్ దళితుల భూమిని ఆక్ర మించడానికి చూస్తూ తహసిల్దార్‌కు దరఖాస్తు పెట్టుకోగా మూసాపేట తహ సిల్దార్ మంజుల ఆన్‌లైన్‌లో ఉండి తెలంగాణ పాస్‌బుక్ ఉన్న కాని ఆక్రమిం చిన వారికి వారికి సిఫారసు లెటర్ ఇచ్చి దళితుల నోట్లో మట్టి కొట్టాలని చూసిన తహసిల్దార్‌కు జిల్లా కోర్టు నుండి దళితుల భూమిలోకి ఎవరు వెళ్లొ ద్దంటూ ఆర్డర్‌తో పాటు సమన్లు పంపించింది.

## నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాలు

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక ఎస్సై వెంకటయ్య తెలిపారు. వారంపాటు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తు న్నట్లు తెలిపారు. 1944 ఏప్రిల్ 14న ముంబైలోని విక్టోరియా షిప్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో మరణించిన ఫైర్ సిబ్బంది జ్ఞాప కార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థలు, వివిధ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, కర్మాగారాలు, కాలనీలలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**వెల్దండ, ఏప్రిల్13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామా నికి మంజూరైన బీటీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, సర్పంచ్ అంజినాయక్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన నారాయణపూర్ గ్రామ పంచా యతీకి బీటీ రోడ్డు సౌకర్యం లేక తాండ వాసులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రభుత్వానికి మొర పెట్టుకోవడంతో స్పందించి నూతన బీటీ రోడ్డును మంజూరు చేయడమైందని,బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్, సురేం దర్, తారాసింగ్, మజ్జిలాల్, శంకర్, రమేష్, చిరంజీవి, శ్రీను, భిక్య నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మాట ఇస్తే మరువని నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ అన్ని వర్గాల అభివృద్ధే తన ధ్యేయమంటూ ప్రజల సమస్యలను తెలు సుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తూ మాట ఇస్తే మరువని నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అహర్నిశ కాలంలోనే నియోజకవర్గ ప్రజలకు చేరువై విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన ధ్యేయమంటూ ముందుకు కదిలారు.వారి సారథ్యంలో నియోజకవర్గంఅన్ని రంగాల్లో అభి వృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు.వెల్దండ మండలపరిధిలోని రావి చెట్టుబావితాండలోమున్నసాథ్ దేవాలయప్రహరిగోడ పనులుయుద్ద ప్రతిపాదిక న కొనసాగుతున్నాయి. ఇదే కాకుండా నియోజకవర్గంలో చేపడుతు న్న పలు అభివృద్ధిపనులు శరవేగంగాకొనసాగుతున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట పట్టణ మండలానికి చెందిన 23 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 10,50,000 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ధన్వాడ మండలం మరికల్‌కు చెందిన 13 మంది లబ్దిదారులకు సీఎం సహయనిధి ద్వారా మంజూరైన 6,32,000 లక్షల విలువ గలచెక్కులను ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని వివిధ కారణాలతో అనారోగ్యంకుగురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.